మనోహరాబాద్ : మండల కేంద్రంలో మొక్కనాటుతున్న మాజీ జడ్పీ చైర్ పర్సన్ ర్యాకల హేమలతాశేఖర్ గౌడ్

చిన్నశంకరంపేటలో కేక్‌కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పెద్దశంకరంపేటలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ మండల నాయకులు

కొల్చారం: కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థినులకు పండ్లు పంపణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

శివ్వంపేటలో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి

ఊరూరా పండుగలా..

జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు కేక్‌కట్‌చేశారు. అన్నదాన కార్యక్రమాలు, రోగులకు పండ్లు పంపిణీ, మొక్కలు నాటి తమ అభిమానాన్ని చాటుకున్నారు. కేసీఆర్ మళ్లీ సీఎం కావాలని ఆయన పేరిట ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అర్చనలు చేశారు.

- సంగారెడ్డి జిల్లా నెట్‌వర్క్, ఫిబ్రవరి 17

కౌడిపల్లి: ప్రభుత్వ దవాఖాన ఎదుట కేక్‌కట్‌చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

తూప్రాన్: మాజీ జడ్పీటీసీ బస్వన్నగారి రాణీ సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, సత్యనారాయణ గౌడ్, రాఘవేందర్ గౌడ్, బాబుల్ రెడ్డి

మెదక్ మున్సిపాలిటీ : 30వ వార్డులో మొక్కలు నాటుతున్న మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్

చిలిపిచెడ్‌లో కేసీఆర్ పుట్టినరోజు సంబురాలు చేస్తున్న మండల బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు,నాయకులు

అల్లాదుర్గం : కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా విద్యార్థులకు ప్యాడ్లు,పెన్నులు అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పాపన్నపేట: కేసీఆర్ పేరిట ఏడుపాయల దుర్గమ్మకు పూజలు చేయిస్తున్న మాజీ పాలక వర్గ చైర్మన్ బాలగౌడ్

నిజాంపేటలో కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా కేక్‌కట్ చేస్తున్న బీఆర్ఎస్ మండల నాయకులు

చేగుంట : నార్సింగి మండలకేంద్రంలో కేక్‌కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మెదక్ : మంబోజిపల్లిలో కేక్‌కట్ చేస్తున్న బీఆర్ఎస్వీ నాయకులు

మాజీ మంత్రి కేటీఆర్‌ను కలిసిన నేతలు

మాజీ మంత్రి కేటీఆర్‌తో పాతూరి గోపాల్

చిలిపిచెడ్, ఫిబ్రవరి 17 : మాజీ మంత్రి కేటీఆర్‌ను మండలం లోని చండూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పాతూరి గోపాల్ సోమవారం మర్యాదపూర్వకంగా హైదరాబాద్‌లో కలిశారు. కేసీఆర్ పుట్టిన రోజు పురస్కరించుకొని హైదరాబాద్‌కు వెళ్లిన గోపాల్ కేటీఆర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

హద్దులు దాటిన అభిమానం

కాంగ్రెస్ నాయకులకు చాక్లెట్లు పంచుతున్న సీపీఐ నాయకుడు బాలగౌడ్

నిజాంపేట, ఫిబ్రవరి 17 : బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ సీఎం కేసీఆర్ పార్టీలకతీతంగా సబ్బండ వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను సమర్థవంతగా అమలు చేసిండు. కేసీఆర్ చేసిన మంచి పనులను రాష్ట్ర ప్రజలు నేటికి మర్చిపోలేక సమయం వచ్చినప్పుడు పలు సందర్భాల్లో ఆయనపై ప్రేమను వ్యక్త పర్చుతున్నారు. ఈ క్రమంలో నిజాంపేట నూతన బస్టాప్‌లో చల్మెడ గ్రామానికి చెందిన సీపీఐ నాయకుడు బాలగౌడ్ స్థానిక కాంగ్రెస్ నాయకులకు చాక్లెట్లను పంచి కేసీఆర్‌పై తన అభిమానాన్ని చాటుకున్నాడు.

బస్సు సౌకర్యం కల్పించాలి

వెల్దుర్తి, ఫిబ్రవరి 17 : మండల కేంద్రమైన వెల్దుర్తి నుంచి మెదక్, నర్సాపూర్, తూప్రాన్, హైదరాబాద్‌లకు బస్సు సౌకర్యం కల్పించాలని బీఆర్ఎస్ నాయకులు మోహన్‌రెడ్డి, నర్సింహులు, కృష్ణాగౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం వెల్దుర్తిలో నాయకులు అశోక్‌గౌడ్, నారాయణ, అంజాగౌడ్, శ్రవణ్‌లతో కలిసి విలేకర్లతో మాట్లాడారు. నర్సాపూర్, వెల్దుర్తి, మెదక్‌లకు ఒకే బస్సు ఉదయం, సాయంత్రం ఒక్కో ట్రిప్పువెళ్తుందని, అదికూడా సమయానికి రాకపోవడంతో విద్యార్థులు, ఉద్యోగులు, ముఖ్యంగా మహిళా ఉద్యోగులు, యువత నానా అవస్థలు పడుతున్నారన్నారు. కావున ఆర్టీసీ అధికారులు స్పందించి బస్సులను నడపాలని కోరారు.

దుర్గమ్మగుడికి రూ. లక్ష విరాళం

శివ్వంపేట, ఫిబ్రవరి 17 : మండల కేంద్రమైన శివ్వంపేటలో పురాతన దుర్గా మాత దేవాలయ అభివృద్ధికి మాజీ జడ్పీటీసీ పబ్బమహేశ్‌గుప్తా సోమవారం దుర్గమ్మ ఆలయ కమిటీ సభ్యులకు రూ. లక్ష విరాళాన్ని అందజేశారు. మాజీ ఉప సర్పంచ్ పద్మవెంకటేశ్, గ్రామకమిటీ అధ్యక్షుడు ముద్దగల్ల లక్ష్మీనర్సయ్య, నాయకులు రామాగౌడ్, కొండల్, పోచాగౌడ్, కోవూరి వెంకటేశ్, దొడ్లె అశోక్, మియ్యడి సింహం, త్రినేశ్‌గౌడ్, వజ్జ హరి తదితరులు ఉన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

మెదక్ అర్బన్ ,ఫిబ్రవరి 17 : కరెంట్ షాక్ సర్క్యూట్‌తో ఇల్లు పూర్తిగా దగ్ధమై రూ.20 లక్షల ఆస్తి నష్టం జరిగన సంఘటన జిల్లా కేంద్రంలోని కుమ్మరిగడ్డలో సోమవారం చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం..కోతులు కరెంట్ వైర్లు పట్టుకొని ఊపడంతో కుమ్మరిగడ్డకు చెందిన ల్యాబ్ టెక్నీషియన్ కుమ్మరి సంతోష్‌కు చెందిన ఇల్లు షార్ట్ సర్క్యూట్‌తో పూర్తిగా దగ్ధమైందని తెలిపారు. మెడికల్ ల్యాబ్ ఏర్పాటు కోసం సమకూర్చుకున్న రూ.4లక్షల నగదు, 15 తులాల బంగారం అభరణాలు, ఫ్యాషన్ ప్రోబైక్, ఫ్రిడ్జి, టీవీతో పాటు సంతోష్, ఆయన భార్యకు సంబంధించిన విద్యార్హత సర్టిఫికెట్లు పూర్తిగా మంటల్లో కాలిపోయాయని పేర్కొన్నారు. ఇంటికి మంటలు అంటుకున్న సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది ఫైరింజన్‌తో వచ్చి మంటలు ఆర్పారు. ప్రభుత్వం అదుకోవాలని కోరారు.

భర్త చేతిలో భార్య హతం

తూప్రాన్, ఫిబ్రవరి 17 : భర్త చేతిలో భార్య హత్యకు గురైన ఘటన తూప్రాన్ మున్సిపాలిటీ పరిధి పోతరాజ్‌పల్లిలో సోమవారం జరిగింది. సీఐ రంగకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. మధ్యప్రదేశ్‌కి చెందిన ఆదివాసీ అశోక్ అతడి భార్య శివకాళీ అలియాస్ రామ్‌కాళీ (35) బతుకు దెరువుకోసం తూప్రాన్ వచ్చి ఓ అద్దె ఇంట్లో ఉంటూ, కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. తాగుడుకు బానిసైన అశోక్ ఆదివారం రాత్రి డబ్బుల విషయంలో ఇద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకోగా, ఆవేశంతో భార్య శివకాళీ తలపై కొట్టగా తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందింది. స్థానికుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తూప్రాన్ సీఐ రంగకృష్ణ తెలిపారు.

విద్యార్థికి పదోతరగతి టర్నింగ్

కౌడిపల్లి, ఫిబ్రవరి 17 : చదువులో పదోతరగతి ఒక టర్నింగ్ పాయింట్ అని విద్యాధికారి రాధకిషన్ అన్నారు. సోమవారం మండలంలోని వెల్మకన్న ఉన్నత పాఠశాలను సందర్శించారు. అనంతరం కొట్టాల, లింగంపల్లి ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనంతో పాటు రికార్డులను పరిశీలించారు. ఉపాధ్యాయులు ఉన్నారు.

తెలంగాణ ప్రదాత కేసీఆర్

- కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలన్నదే ప్రజల ఆకాంక్ష
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి

రామాయంపేటలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్నమాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి

మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 17 : తెలంగాణ రాష్ట్ర ప్రదాత.. బంగారు తెలంగాణ నిర్మాత కేసీఆర్ అని.. 60 ఏండ్ల తెలంగాణ కలను సాకారం చేసిన చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కిందని దేశానికే దిక్సూచిగా కేసీఆర్ నిలిచారని మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 71వ పుట్టిన రోజు పురస్కరించుకొని సోమవారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో మాజీ మున్సిపల్ చైర్మన్లు మల్లికార్జున్‌గౌడ్, బట్టి జగపతి, బీఆర్ఎస్ పట్టణ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు, కో-కన్వీనర్లు గడ్డమీది కృష్ణాగౌడ్, లింగారెడ్డి తదితర బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి కలిసి కేక్ కట్ చేసి కార్యాలయ ప్రాంగణంలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ తినిపించారు. పద్మాదేవేందర్‌రెడ్డితో పాటు బీఆర్ఎస్ శ్రేణులు గులాబీ తలపాగాలు ఆకర్షణగా నిలిచారు. మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు కృష్ణారెడ్డి, జయరాజు, ఆర్‌కె శ్రీనివాస్, సుంకయ్య, రబ్బీ, విశ్వం, మధు, చంద్రకళ, మాయ మల్లేశం, పేర్క కిషన్, ఏడుపాయల మాజీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు చింతల నర్సింహులు, బట్టి ఉదయ్, సాయిలు, మహ్మద్, జుబేర్, పాపయ్య, నగేశ్, ముకుందం, గట్టేశ్, అంజాగౌడ్, కిష్టయ్య, నరేందర్‌రెడ్డి, రాజు, అరుణ్, అజ్గర్ అలీ, అరుణ్, జగదీశ్, శ్రీనివాస్‌గౌడ్, ఆంజనేయులు, మోచి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

రామాయంపేటలో..

రామాయంపేట, ఫిబ్రవరి 17: తెలంగాణ రాష్ట్రానికి దశదిశ అన్ని కేసీఆరేనని ప్రజలతా మళ్లీ కేసీఆర్‌నే కోరుకుటంన్నారని మెదక్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. మాజీ సీఎం, తెలంగాణ జాతిపిత, రాష్ట్ర ప్రదాత కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా రామాయంపేటకు విచ్చేసిన పద్మాదేవేందర్‌రెడ్డి 72 కిలోల కేక్‌ను కట్‌చేసి కార్యకర్తలకు తినిపించారు. రామాయంపేట పురపాలిక మాజీ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ బాదె చంద్రం, సిద్దిరాంరెడ్డి, ఎస్‌కె హైమద్, మాజీ ఎంపీపీ బిజ్జ సంపత్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ కిష్టారెడ్డి, కో-ఆప్షన్ మెంబర్ అబ్దుల్ అజీజ్, రంజిత్, చల్మెడ మహేశ్, కన్నపురం కృష్ణాగౌడ్, ఎండీ అస్నొద్దీన్, చంద్రశేఖర్ రావు, పాకాల రామారావు, చింతల ఏసుపాల్, శ్రీకాంత్ సాగర్, నాగార్జున, నీల రాజు, మల్యాల కిషన్, రాజుయాదవ్, కొండల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

వెల్దుర్తిలో బస్టాండ్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

టేక్మాల్ : కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మెరుగైన ఉత్తీర్ణత సాధించాలి

మెదక్, ఫిబ్రవరి 17 (నమస్తే తెలంగాణ) : ప్రభుత్వ వసతి గృహాలలో ఉన్నతమైన సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందని టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షుడు దొంత నరేందర్ విద్యార్థులకు సూచించారు. సోమవారం స్థానిక టీఎన్జీవో భవన్‌లో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు జిల్లా అధికారి శశికళ ఏర్పాటు చేసిన ప్రేరణ తరగతుల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ఇష్టపడి చదవాలన్నారు. జిల్లా కార్యదర్శి మినికే రాజ్ కుమార్‌తో కలిసి బాల బాలికలకు పరీక్షా ప్యాడ్లు, వాటర్ బాటిల్స్, తదితర స్టడీ మెటీరియల్స్ అందజేశారు.

కేసీఆర్ పాలన.. లోటు కొట్టొచ్చింది

నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

నర్సాపూర్ క్యాంప్ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

నర్సాపూర్, ఫిబ్రవరి 17 : కేసీఆర్ పాలన లోటు రాష్ట్ర ప్రజలకు కొట్టొచ్చినట్లు కనపడుతున్నదని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి పేర్కొన్నారు. సోమవారం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలు ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి సమక్షంలో నర్సాపూర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బీఆర్ఎస్ కార్యకర్తల సమక్షంలో కేక్‌కట్ చేసి కేసీఆర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నర్సాపూర్ ఏరియా ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ అశోక్‌గౌడ్, మాజీ వైస్ చైర్మన్ నయూమొద్దీన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సంతోష్‌రెడ్డి, సత్యంగౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, జడ్పీ కో-ఆప్షన్ మాజీ మెంబర్ మన్సూర్, మాజీ వైస్ ఎంపీపీ నర్సింగరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, పట్టణాధ్యక్షుడు భిక్షపతి, బీఆర్ఎస్ నాయకులు షేక్‌హుస్సేన్, సుధాకర్‌రెడ్డి, జీవన్‌రెడ్డి, శివకుమార్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

108కలశాలతో అమ్మవారికి అభిషేకం

పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శేరిసుభాష్ రెడ్డి

పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి

శివ్వంపేట, ఫిబ్రవరి 17 : ఒకట్టైన శివ్వంపేటలో వెలసిన శ్రీబగలాముఖి శక్తిపీఠంలో సోమవారం ఉపాసకులు శాస్త్రుల వేంకటేశ్వరశర్మ ఆధ్వర్యంలో ద్వితీయవార్షిత్సం కన్నులపండుగగా జరిగింది. ఉదయం గణపతి పూజ, పుణ్యాహవచనం మొదలైన పూజలు వేదమంత్రోచ్చరణల మధ్య 108 కలశాల మంత్రజలలాతో అమ్మవారికి అభిషేకం, ధ్వజారోహణం, హరిద్రార్చన, మంగళహారతి, పూర్ణాహుతి కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. వార్షికోత్సవ ఏర్పాట్లను బగలాముఖి చారిటబుల్ ట్రస్టుసభ్యులు మాజీ జడ్పీటీసీ పబ్బమహేశ్‌గుప్తా పర్యవేక్షించారు. అమ్మవారికి నిర్వహించిన పూజలలో ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, మెదక్ ఎమ్మెల్సీ శేరిసుభాష్‌రెడ్డి హాజరై పూజల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, మాజీ జడ్పీటీసీ పబ్బమహేశ్‌గుప్తా, జడ్పీ కో-ఆప్షన్ మాజీ సభ్యులు మన్సూర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రమణాగౌడ్, బీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సిలువేరు వీరేశం, మాజీ వైస్ ఎంపీపీ రమాకాంత్‌రెడ్డి, నాయకులు యాదాగౌడ్, లక్ష్మీనర్స య్య, రాజశేఖర్‌గౌడ్, మైసయ్య యాదవ్, నువ్వుల దశరథ, పద్మవెంకటేశ్, రామాగౌడ్, పోచాగౌడ్, కొండల్ తదితరులు ఉన్నారు.

సంత్ సేవాలాల్‌కు ఘన నివాళి

మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

మెదక్, ఫిబ్రవరి 17 (నమస్తే తెలంగాణ) : బంజారా సమాజానికి సద్గురువు సంత్ సేవాలాల్ మహరాజ్ అని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. సంత్ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవం, 'మహాభోగ్ భండారో' సోమవారం మెదక్ పట్టణంలో సంత్ సేవాలాల్ మహారాజ్ మందిరంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ అధికారి నీలిమ, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధికి అధికారి శశికళ సంబంధిత బంజారా గిరిజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలి

మెదక్ అర్బన్, ఫిబ్రవరి17 : ప్రతి ఒక్కరూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకోవాలని ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నూతనంగా నియామకమైన పోలీస్ సిబ్బంది రెండో బ్యాచ్ శిక్షణ ముగింపు కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. పాత నేరస్తులపై నిఘా పెట్టి ఉండాలని సూచించారు. ఇన్‌స్పెక్టర్ మధుసూదన్‌గౌడ్ పాల్గొన్నారు.

అర్జీదారుల సమస్యలు త్వరగా పరిష్కరించాలి

అర్జీదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ ఉదయ్‌కుమార్

మెదక్ అర్బన్, ఫిబ్రవరి17 : అర్జీదారుల సమస్యలు త్వరగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎస్పీ ఉదయ్ కుమార్ సూచించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలు మూలల నుంచి వచ్చినటువంటి అర్జీలను స్వీకరించారు.

ఆలయాల్లో ఎమ్మెల్యే పూజలు



కొండపూర్‌లో పూజలు చేస్తున్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

చేగుంట, ఫిబ్రవరి17 : చేగుంట మండల పరిధిలోని కసాన్‌పల్లి నిర్వహిస్తున్న మల్లికార్జున స్వామి దేవాలయ వార్షికోత్సవాల్లో దుబ్బాక ఎమెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి పాల్గొని సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. కొండపూర్‌లోని సంగరాయని గుట్ట లక్ష్మీనర్సంహ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బండ్ల ఊరేగింపులో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడిఎస్సీ ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్య పాల్గొని, స్వామి వారిని దర్శించుకున్నారు.

డంపింగ్ యార్డు నిర్మాణాన్ని వెంటనే రద్దు చేయాలి

మెదక్, ఫిబ్రవరి 17 (నమస్తే తెలంగాణ) : డంపింగ్ యార్డు నిర్మాణాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం పార్టీ మెదక్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ ఏవో యూనుస్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ మెదక్ జిల్లా కార్యదర్శి కడారి నర్సమ్మ మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలంలోని ప్యారానగర్ శివారులో డంపింగ్‌యార్డ్‌ను ప్రభుత్వం నిర్మిస్తున్నారన్నారు. ఈ డంపింగ్‌యార్డులోకి హైదరాబాద్ పట్టణంలోని వ్యర్థాలు కూడా వస్తాయన్నారు. ఈ వ్యర్థాల వల్ల మెదక్ జిల్లాలోని నర్సాపూర్ మండలంలో పర్యావరణం దెబ్బతినే ప్రమాదం ఉందని ఆరోపించారు. నిర్మాణాన్ని నిలిపివేయాలని సీపీఎం డిమాండ్ చేస్తుందన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

మహిళ దారుణ హత్య

మెదక్ అర్బన్, ఫిబ్రవరి 17 : మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకొని ఆమెను హత్యచేసి పెట్రోల్ పోసి తగలబెట్టిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మెదక్ పట్టణం పోలీస్ స్టేషన్ సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్ పట్టణంలోని ఫతే నగర్ కాలనీకి చెందిన మంగళి రేణుక ఈ నెల 6న కనిపించుట లేదని ఆమె కొడుకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యప్తు ప్రారంభించామని పేర్కొన్నారు. తప్పిపోయిన మహిళ ఫోన్ కాల్ డేటా పరిశీలించగా, దొరికిన ఆధారాల ప్రకారం.. ఎస్ కొండాపూర్ గ్రామం, శంకరంపేట్ ఆర్ మండలానికి చెందిన బత్తుల యేసుతో వివాహేతర సంబంధం పెట్టుకుంది. ఏసును విచారించగా, మెదక్ పట్టణానికి చెందిన రేణుకను ఈ నెల 6న ఎస్ కొండాపూర్ అటవీ ప్రాంతంలోకి తీసుకెళ్లి హత్య చేసి అనంతరం పెట్రోల్ పోసి తగలబెట్టినట్లు ఒప్పుకున్నాడు. నిందితుడి అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపినట్లు సీఐ పేర్కొన్నారు.

బైకు పడి నుంచి గర్భిణి మృతి

చేగుంట, ఫిబ్రవరి 17: మెదక్ జిల్లా నార్సింగి మండలం సంకాపూర్ శివారులో ప్రమాదవశాత్తు బైకు నుంచి పడి ఆరు నెలల గర్భిణి మృతిచెందింది. పోలీసుల వివరాల ప్రకారం చేగుంట మండలం రెడ్డిపల్లికి చెందిన ముప్పిడి రవళి(26) తన భర్త నవీన్, ఏడాది కూతురుతో కలిసి పుట్టిల్లు మెదక్ మండలం రాయునిపల్లి నుంచి రెడ్డిపల్లికి బైక్‌పై బయలుదేరింది. సంకాపూర్ రైల్వే గేట్ సమీపంలో బైకు పైనుంచి ప్రమాదశావత్తు కిందపడింది. దీంతో తీవ్ర గాయాలు కాగా, 108 వాహనంలో నార్సింగిలోని ఓ ప్రైవేటు దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామాయంపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నార్సింగి ఎస్ఐ తెలిపారు.

టీబీ నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి

చేగుంట, ఫిబ్రవరి17: టీబీ నివారణకు వైద్య సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ పేర్కొన్నారు. చేగుంటలో మొబైల్ వాహనం వద్ద రోగులకు అందిస్తున్న ఎక్స్‌రే వైద్యసేవలను సోమవారం పరిశీలించారు. వైద్యులు పాల్గొన్నారు.

గ్రామస్తుల ఆందోళనతో వేలంపాట వాయిదా

కౌడిపల్లి, ఫిబ్రవరి 17 : తునికి నల్ల పోచమ్మ ఆలయం వద్ద వేలం పాట వేయద్దంటూ గ్రామస్తులు, మాజీ చైర్మన్లు, పాలక వర్గం సభ్యుల ఆందోళనతో అధికారులు ఎట్టకేలకు సోమవారం ఆలయ అధికారులు వేలం పాటను వాయిదా వేశారు. ఆలయ ప్రాంగణంలో గ్రామస్తుల సమక్షంలో వేలం పాతకు ఏర్పాట్లు చేసి, వేలం ప్రారంభించగానే గతంలో టెండర్ బాకీలపై ఆందోళనకు దిగారు. ఈనెల 24 న మళ్లీ బహిరంగ వేలం పాట నిర్వహిస్తామన్నారు. బాకీ ఉన్న వారు వేలం పాటలో అనర్హులని తెలిపారు.